manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 194 | ఆదివారం | 05.01.2025



## ప్రమాదాల నియంత్రణకు

# పటిష్ట చర్యలు

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్

**జనగామ, మన చౌరాస్తా :**

రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. శనివారం ఆయన హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్ భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం




చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు.

### రుచికరమైన ఆహారం అందించాలి

రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఈవీఎం గోదాం పరిశీలించిన కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ఈవీఎం గోదాంను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగాకలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పని తీరు, మంటల నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో గోపీరాం, జనగామ తహసీల్దార్ హుస్సేన్ ఉన్నారు.



మీ సమస్యలు తెలుసుకునేందుకే 2

## నేను ఉన్నా..

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




ఫిర్యాదులపై వెంటనే 2

## స్పందించాలి

- వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా




విద్యార్థుల నైపుణ్యాలు 3

## పెంచడమే లక్ష్యం

- జనగామ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

General News



# ఎప్పుడూ పిలిచినా వస్తా..

- మీ సమస్యలు తెలుసుకునేందుకే ఉన్నా
- కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే పల్లా

**మద్దూరు, మన చౌరాస్తా :** 'మీరు ఎప్పుడూ పిలిచినా వస్తా.. మీ సమస్యలు తెలుసుకోవడానికి ఎమ్మెల్యేగా ఉన్నా.. ఏ సమస్య ఉన్నా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తా..' అని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. మద్దూరు, దూల్మిట మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన కళ్యాణిలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మద్దూరు మండలానికి చెందిన 18 మంది, దూల్మిట మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు చెక్కులను అందజేశాకరు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏడాది కాలంలో దాదాపు 1000పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కులను పేదప్రజలకు అందించాం.. ఏ నియోజకవర్గంలో ఇలా సాధ్యం కాలేదన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల విషయంలో ఏ ఒక్కరోజు ఆలస్యం కాకుండా చూస్తున్నామన్నారు. భవిష్యత్ లో కూడా ఇలానే కొనసాగిస్తామన్నారు. చేర్యాల హాస్పిటల్ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు ఏమున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు పార్టీలకు అతీతంగా పైసా ఖర్చు లేకుండా వ్యక్తిగతంగా వైద్యం విషయంలో నీలిమ హాస్పిటల్ ద్వారా వందలాది మందికి సేవలందిస్తున్నామని, ఆ సేవ ఎప్పుడూ కొనసాగుతుందన్నారు.

## పలువురికి పరామర్శ

మద్దూర్ మండలం లద్నూర్ గ్రామ మాజీ సర్పంచ్ దండు సోమమ్మ,



సోమయ్య దంపతులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి శనివారం వారిని పరామర్శించారు. అలాగే దూల్మిట మండలం బేక్కల్‌లో గుండె కన్నయ్య అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం అక్కడికి చేరుకొని మృతదేహంపై పూల మాల వేసి నివాళులు అర్పించారు.

## కాంగ్రెస్ సీనియర్ నేతను కలిసిన ఎమ్మెల్యే

**జనగామ :** జనగామ నియోజకవర్గం శామీర్ పేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సర్వాల నర్సింగ రావు సతీమణి సర్వాల లలిత ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ పల్లా శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**పాలకుర్తి, మన చౌరాస్తా:** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రముఖ ఎన్నారై డా. హనుమండ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నిర్వహించారు. పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ఝాన్సీ రెడ్డి, రాజేందర్ రెడ్డి దంపతులు కేక్ కట్ చేసి నాయకులకు పంచిపెట్టారు. నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం సోమేశ్వరాలయంలో పూజలు నిర్వహించారు.

# బ్రెయిలీ లిపిని విస్తృత పర్చాలి



**జనగామ , మన చౌరాస్తా :** అంధులు, పాక్షిక దృష్టి లోపం కలిగినవారి హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు చేస్తామని, ప్రభుత్వం బ్రెయిలీ లిపిని విస్తృత పర్చాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలోని జిల్లా ప్రజాసంఘాల జిల్లా కార్యాలయంలో ఎన్పిఆర్డి జనగామ జిల్లా అధ్యక్షులు పాముకుంట్ల చందు ఆధ్వర్యంలో అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవాన్ని పురస్కరించుకొని జయంతిని నిర్వహించారన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బిట్ల గణేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం 51శాతం వైద్యుల ధ్రువీకరణ పత్రం (సదరం సర్టిఫికెట్) ఉంటేనే సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రకటించి అంధులకు అన్యాయం చేస్తుందని విమర్శించారు. అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవం స్ఫూర్తితో అంధులు , పాక్షిక దృష్టి లోపం కలిగినవారి హక్కుల కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాలోతు రాజ్ కుమార్, పట్టణ నాయకులు రావుల శ్రీనివాస్, సత్తయ్య, ఎం.డి.అన్వర్, వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై తక్షణమే స్పందించండి

## వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా



**లింగాలఘణపురం, మన చౌరాస్తా :** ప్రజలు అందించే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం లింగాలఘణపురం పోలీస్ స్టేషన్ ను ఆయన తనిఖీ చేశారు. ఉదయం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న కమిషనర్ కు పోలీస్ అధికారులు మొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసుల గౌరవ వందనం చేశారు. ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించిన అనంతరం సిబ్బందికి పోలీస్ శాఖ మంజూరు చేసిన కిట్ ఆర్టికల్స్ ను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పెండింగి కేసులు, నిందితుల అరెస్ట్, కేసుల దర్యాప్తు వివరాలు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలు కోర్ట్ లో పెండింగ్ లో




ఉన్న కేసుల వివరాలను తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీంచారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రధాన రోడ్డు మార్గంలో ప్రమాదాల నివారణకు హెచ్చరిక సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని, అలాగే దొంగతానాల నిర్వరణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కేసుల దర్యాప్తు విషయం అలసత్వం వహించొద్దని సూచించారు. ఆయన వెంట డీసీపీ రాజమహేంద్రనాయక్, ఘన్‌పూర్ ఏసీపీ భీం శర్మ , సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై శ్రవణ్ కుమార్ ఉన్నారు.



# విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచాలి

## మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్

**జనగామ, మన చౌరాస్తా :** విద్యార్థుల్లో నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ఎర్త్ ఫౌండేషన్ లక్ష్యంగా పనిచేస్తుందని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. శనివారం ధర్మకంచ జెడ్పీహెచ్ఎస్‌లో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సైన్స్ ఆన్ వీల్స్ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హైజరై ప్రారంభించారు. హెచ్ఎం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అతిథులుగా జిల్లా విద్యాశాఖ ఏఎంవో శ్రీనివాస్, ఎస్‌వో రాజు, సీఎంవో నరసింహ రావు పాల్గొనగా కార్యక్రమాన్ని ఉద్దేశించి శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ ఎర్త్ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం సైన్స్ ఆన్ వీల్స్ ఇక్కడి తీసుకొచ్చి ప్రాక్టికల్ నాలెడ్జ్ వచ్చేలా కార్యక్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళంపల్లి రాజు, కో ఆర్డినేటర్ ఆంజనేయులు, సిబ్బంది ప్రవీణ్, నరేష్, వార్డు నాయకులు ముద్దపాక స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# టెండర్ ద్వారా రూ. 4.20 లక్షల ఆదాయం

**పాలకుర్తి , మన చౌరాస్తా :** శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో అభిషేకము ,వాహన పూజ సామాగ్రి సామాగ్రి సప్లై చేయుటకు టెండర్ డ్రా ద్వారా రూ.4.20 లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయం ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. శనివారం ఆలయంలోని కల్యాణమండపంలో సీల్డ్ టెండర్, డ్రా ద్వారా నిర్వహించారు. ఆలయంలో అభిషేకము,వాహన పూజ సామాగ్రి సామాగ్రి సప్లై చేయుటకు 42 మంది షెడ్యూల్ కొనుగోలు చేయగా, పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ డ్రా తీయగా డ్రా ద్వారా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సింగ శ్రీలత టెండర్ దక్కించుకున్నారు. మొత్తం 18 రకాల టెండర్లకు తొమ్మిది టెండర్లు పూర్తి కాగా, మిగతా తొమ్మిది రకాల టెండర్లు వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు. వాయిదా పడిన తొమ్మిది రకాల టెండర్లకు తిరిగి సీల్డ్ టెండర్లు నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఈవో



తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడవటూరు దేవస్థానం ఈవో వంశీ , ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆర్ ఐ రాకేష్, ఆలయ సిబ్బంది,టెండర్ దారులు పాల్గొన్నారు.

# అంధుల మార్గనిర్దేశకుడు లూయిస్ బ్రెయిలీ

## – డీఆర్డీవో ఎన్. వసంత

**జనగామ, మన చౌరాస్తా :** అంధుల మార్గనిర్దేశకుడు లూయిస్ బ్రెయిలీ అని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి ఎన్.వసంత అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని మినీ మీటింగ్ హాల్ లో లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలను జిల్లా మహిళా శిశు సంక్షేమం, దివ్యంగుల సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా దివ్యంగులతో అధికారులు కేక్ ను కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. అంధులకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన బ్రెయిలీ లిపి క్యాలండర్ ను ఆవిష్కరించారు. అనంతరం డీఆర్డీవో మాట్లాడుతూ దివ్యంగుల అంధులకు ప్రత్యేక లిపి ని కనిపెట్టి వారి జీవితాల్లో వెలుగులు నింపిన మార్గనిర్దేశకుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. లూయిస్ బ్రెయిలీని ఆదర్శంగా తీసుకొని ప్రతిభావంతులుగా ఎదగాలని, విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు.







# గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం



**బోథ్, మన చౌరాస్తా :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికలు బోథ్ పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశానికి నిర్వహించే పరీక్షకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకులాల జోనల్ అధికారి ఫ్లోరెన్స్ రాణి ,ప్రిన్సిపాల్ జి సంగీత ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ, జనరల్ విద్యార్థులకు ఐదో తరగతిలో ప్రవేశం కోసం నిర్వహించే అర్హత పరీక్షకు ఫిబ్రవరి 1వరకు ఆన్‌లైన్‌లో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశం కోసం ప్రస్తుత నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. అదేవిధంగా 6, 7, 8, 9 తరగతుల్లో మిగిలిన సీట్లకు కూడా దరఖాస్తు చేసుకోవాలి అని తెలిపారు. ఉమ్మడి జిల్లాను యూనిట్ గా చేసుకొని ప్రవేశాలు ఉంటాయని అన్నారు. దరఖాస్తు చేసుకునే వారికి నాలుగు తరగతితో పాటు ఆరు,ఏడు, ఎనిమిది,తొమ్మిది, తరగతి విద్యార్థులకు కూడా అదే రోజు అనగా ఫిబ్రవరి 23న ప్రవేశ పరీక్ష ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారి వెబ్ సైట్ https:/tgswreis.telangana,https:/they.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.సంగీత సూచించారు.




# పేదలందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**జనగామ, మన చౌరాస్తా :** సీపీఎం పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన సీపీఎం పార్టీ జిల్లా కమిటీకి జిల్లా కార్యవర్గ సభ్యులు రాపర్తి రాజు అధ్యక్షత వహించగా సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి మొకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జనగామ జిల్లాలో ఇండ్ల స్థలాలు లేని పేదలందరికీ ఇండ్ల స్థలాలు 120 గజాలు ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 15 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జనగామ జిల్లా కలక్టర్ కార్యాలయం ముందు 6న నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అదే విధంగా అర్హులైన వారందరికీ పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే వేసుకున్న గుడిసె వాసులకు పట్టాలు ఇవ్వాలని, నర్మెట్ట మండలం వెల్దండ గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లను హైకోర్టును ఆశ్రయించిన పేదలకు ఇవ్వాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరి అహల్య , సంబరాజు యాదగిరి, రాపర్తి సోమన్న, బొట్ల శేఖర్, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పోతుకునూరి ఉపేందర్, రమేష్, భూక్య చందు నాయక్, ఎండి అజారుద్దీన్, యాకన్న, ఎండి షబానా బిట్ల గణేష్, చిట్యాల సోమన్న, బెల్లంకొండ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాగారంలో కార్డెన్ సెర్చ్

**హసన్ పర్తి , మన చౌరాస్తా :** పోలీస్ కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా నాగారం గ్రామంలో ఏసీపీ ఖాజీపేట డివిజన్ పి. తిరుమల్ ఆధ్వర్యంలో హసన్ పర్తి సీఐ వి. చేరాలు, కమలాపూర్ సీఐ హరికృష్ణ, ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల అనంతరం ప్రజలను ఉద్దేశించి ఏసీపీ ఖాజీపేట మత్తు పానీయాలు, మాదకద్రవ్యాలు, రోడ్డు భద్రత వారోత్సవాలు సైబర్ క్రైమ్, మూఢనమ్మకాలపై అవగాహన కల్పిస్తూ మాట్లాడారు.

## ట్రిపుల్ ఆర్ సీక్వెల్‌పై

# క్రేజీ అప్‌డేట్

RRR సినిమాకు సీక్వెల్ నిజంగా సాధ్యమేనా..? అందులోనే పూర్తి కథ చెప్పారు దర్శకుడు రాజమౌళి. మరి అలాంటప్పుడు సీక్వెల్‌కు ఛాన్స్ ఎక్కడుంది..? ఒకవేళ ఉంటే RRR రెండో పార్ట్‌లో ఏం చెప్పాలనుకుంటున్నారు..? ఈ సీక్వెల్ ఉంటే.. సెట్స్‌పైకి రావడానికి ఎన్నేళ్ళు పడుతుంది..? అసలు ట్రిపుల్ ఆర్ సీక్వెల్‌పై మేకర్స్ ఏమంటున్నారు..? రామ్ చరణ్, తారక్ హీరోలుగా నటించిన RRR చూసాక.. దానికి సీక్వెల్ వస్తుందని.. ఉంటుందని ఎవరూ అనుకోరు. ఎందుకంటే ఆ కథను అంత పర్ఫెక్టుగా ముగించారు దర్శకుడు ధీరుడు రాజమౌళి. కానీ రిలీజ్ అయ్యాక వరల్డ్ వైడ్‌గా అది సృష్టించిన సంచలనం చూసి పార్ట్ 2 చేస్తే బాగుంటుందనే ఆలోచన దర్శక నిర్మాతలకు వచ్చింది. ఆ మధ్య ఆస్కార్ సమయంలో రాజమౌళి కూడా ఇదే చెప్పారు. ట్రిపుల్ ఆర్ సీక్వెల్‌పై రెండేళ్ళ కిందే కన్ఫర్మేషన్ ఇచ్చారు విజయేంద్రప్రసాద్. కథ కూడా సిద్ధంగా ఉందన్నారు. అయితే రాజమౌళి చెప్పలేదు కాబట్టి ఎవరూ సీరియస్‌గా తీసుకోలేదు. కానీ తాజాగా RRR డాక్యుమెంటరీకి వస్తున్న రెస్పాన్స్ చూసి.. సీక్వెల్‌పై సీరియస్‌గా ఆలోచిస్తున్నారు మేకర్స్. రాజమౌళి కూడా పార్ట్ 2 చేస్తే బాగుంటుందంటున్నారు. RRR సీక్వెల్ ఆలోచన బాగానే ఉన్నా.. ఆచరణ అంత ఈజీ కాకపోవచ్చు. SSMB 29 అయ్యేసరికే కనీసం మూడేళ్ళు పడుతుంది. మరోవైపు రామ్ చరణ్, ఎన్టీఆర్ మరో మూడు నాలుగేళ్లకు సరిపోయే ప్రాజెక్ట్స్ సైన్ చేసారు. పైగా సీక్వెల్‌లో ఎలాంటి కథ చెప్తారనేది కూడా ఆసక్తికరమే. మొత్తానికి ట్రిపుల్ ఆర్ సీక్వెల్ అనౌన్స్ చేసినంత ఈజీ అయితే కాదు.



# Varsha

## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు..

నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్షణీయంగా డిజైనింగ్ చేయబడును..

వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

